


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 20 | మార్చి | 2025 | పేజీలు : 6



## మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతం చేయాలి

- శాఖల సమన్వయంతో నిర్వాసితులకు న్యాయం చేస్తూ భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రిటైనింగ్ వాల్ భూసేకరణ, నిర్మాణ పనుల పరిశీలన

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్విడేట్ ను పరిశీలించారు. రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్థితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు - మిగతా 2లో..

## బడ్జెట్ అంకెల గారడీ

- కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పింది
- కొత్తగా రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పందన



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పందన నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది.ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను - మిగతా 5లో..



4 లో

## రొయ్యల సాగుపై మత్స్యకారులకు అవగాహన సదస్సు

## ఆత్మీయత.. మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) : ఏదులాపురం మున్సిపాలిటీ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని

మిగతా 5లో..

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్
- 1500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు



## ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది
- మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశం
- కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

6 లో

## వేసవిలో పక్షుల కోసం ప్రత్యేక చర్యలు

### ఖమ్మం నగర పాలక సంస్థ





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : వేసవి కాలంలో పక్షులకు నీటి కొరత కలగకుండా చూడటానికి ఖమ్మం నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా, నగరంలోని అన్ని పార్కులు, ఉద్యానవనాల్లో ప్రత్యేకంగా నీటి పాత్రలను ఏర్పాటు చేసి వాటిలో నీరు ఉంచే ఏర్పాట్లు చేయబడుతున్నాయి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుండగా, నగర ప్రజలందరూ సహకరించాలని మరియు పక్షులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలని మనవి చేస్తున్నాం.

## ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ , ఇ ఇ. శ్రీనివాస్ ( హౌసింగ్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) కలిసి మున్సిపల్ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసి వార్డ్ ఆఫీసర్ అందరూ ప్రతి ఇంటికి ఖచ్చితంగా వెళ్లి ఎల్1 సర్వే నిర్వహించాలని ఏ ఒక్క ఇంటిని కూడా మిస్ చేయొద్దని అందరికి ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు . ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కోసం జెన్యూన్ లబ్ధిదారులని గుర్తించడం కోసం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని అందువల్ల ఎవరు ఎటువంటి తప్పులకి తావు లేకుండా సర్వే నిర్వహించాలని అన్నారు.

## నగర గ్రంథాలయంలో తగిన వసతులు



ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి : ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న పాత మున్సిపల్ గ్రంథాలయాలం, ఉద్యోగస్తుల అవసరాలకు తగ్గట్టుగా సదుపాయాలు కల్పిస్తున్నది. త్రాగునీరు, కాంపిటేటివ్ బుక్స్, వేసవిలో చల్లదనం కోసం ఏసీ లను ప్రారంభించింది, వివిధ రకాల సమాచారం కోసం న్యూస్ పేపర్లు మరియు ఇంటర్నెట్ కనెక్షన్ అందుబాటులోకి తెచ్చింది.భద్రత దృష్ట్యా సీసీటీవీ కెమెరాలను అమర్చి మున్సిపల్ సిబ్బంది ద్వారా పర్యవేక్షిస్తున్నారు. గాంధీ లైబ్రరీ, జమలాపురం కేశవరావు లైబ్రరీ, మహిళా గ్రంథాలయం కు కూడా బుక్ సెల్ఫ్స్ , బ్యాగ్, రాక్స్, త్రాగునీటి సౌకర్యం, వాష్రూమ్స్, ఇంటర్నెట్ ఫెసిలిటీ తో పాటుగా అన్ని సౌకర్యాలు కల్పించబోతున్నారని కమిషనర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# పది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి



### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : ఆందోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు. మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్ లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు. మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్ గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమం రూపొందించామని అన్నారు. గత 4 నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు. ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవడానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు. అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళ్ళు పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి




## యువత డ్రగ్స్,మాదక ద్రవ్యాలను తరిమికొట్టాలి

### డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపు

రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) : మార్చి 23 భగత్ సింగ్ సహచరుల 94వ వర్ధంతి సందర్భంగా యస్.యఫ్.ఐ, డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్మారక వారోత్సవాలలో భాగంగా స్థానిక ఖమ్మంలోని పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాలలో "మతోన్మాదం-డ్రగ్స్-యువతపై ప్రభావం" అనే అంశంపై యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పునుకుల.సుధాకర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది.రిగింది.ఈ సెమినార్ కు వారు అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని,వాటిని అధిగమించి సేవా కార్యక్రమాలు క్రీడా రంగాల్లో ముందునని అన్నారు.విద్యార్థులను యువతులను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముందుంటుందని ఆయన అన్నారు.భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులకు నిజమైన నివాళి అంటే యువత మతోన్మాదం మీద పోరాటం చేయటమే అనీ వారు అన్నారు.ముఖ్యంగా భగత్ సింగ్ మతోన్మాదం మీద అనడే ఆయన పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతోన్మాదంకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు అన్నారు.అవినీతి, మతోన్మాదం డ్రగ్స్, అశ్లీల సినిమాలు,కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు,యూటీజింగ్,ర్యాగింగ్, మద్యం, కల్తీ, ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతల మీద,దేశంలో విద్య కషాయికరణకు,<మతోన్మాదంకి,డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యస్.యఫ్.ఐ జిల్లా నాయకులు మనోజ్,లోకేష్,గీతాంజలి,పుష్ప విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రంజక బడ్జెట్

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : తెలంగాణ శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనానికి పునాదులు వేసిందని ఇది ప్రజా రంజక బడ్జెట్ అని వర్గాలను కలుపుతూ అభివృద్ధి ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ గా వర్ణించి ఆనందం వ్యక్తం చేసినారు.. ఆర్థిక శాఖ మంత్రిగా భట్టి విక్రమార్క రాజ్యాంగబద్ధంగా భావి భారత పౌరుల మనుగడను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి ధ్యేయంగా ప్రజారంచకమైన బడ్జెట్ను ప్రవేశపెట్టి ఈనాడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాను.. గత దశాబ్ద కాలం పాలించిన ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక హింస కాండాన్ని సృష్టించినారు ఈనాడు రాష్ట్రాన్ని ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ప్రజల మండలాలు పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రభుత్వాన్ని తీర్చిదిద్దుతున్న ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున, జిల్లా ప్రజల తరపున వారికి నా ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాము.. ఈనాడు ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్లో వ్యవసాయ శాఖకు 24,438 కోట్ల రూపాయలు, విద్యుత్ శాఖకు 21,221 కోట్లు, మరియు ఆరు గారెంటీ ల అమలకు పద్దులో అధిక మొత్తం కేటాయించినందుకు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా రూపుదిద్దుకొందని ఆనందం వ్యక్తం చేశారు.. విద్యా వైద్యం వ్యవసాయం సాగునీటి రంగాల అభ్యున్నతికి సంక్షేమ అభివృద్ధిని సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు ముందుకు వేస్తుందని తెలియజేస్తూ పథకాల అమలు ద్వారా ప్రజలు మరింత మెరుగైన జీవనాన్ని ఆనందించాలని తపన ఈ బడ్జెట్ లో కళ్ళకు కట్టినట్లు అభివర్ణించారు.. తెలంగాణ అభివృద్ధి ప్రక్రియలో గణనయంగా దోహదపడుతున్న బడ్జెట్ అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమతౌకం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి

కూసుమంచి, మార్చి 19 (ప్రజా జ్యోతి) : కూసుమంచి మండలంలోని నేలపట్ల గ్రామంలో రైతులకు కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నట్లు గమనించడం జరిగిందని, దీనిని అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ సహకారంతో రైతుల వ్యవసాయ భూముల్లో నీటి కుంటలను ఈజీఎస్ ద్వారా తవ్వించేందుకు నిర్ణయించారని కావున ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ భూమిలో వాలు ఉన్న ప్రదేశంలో భూమిని చూపించినట్లైతే రైతులకు ఎటువంటి ఖర్చు లేకుండా వారి కోరిన పరిమాణంలో నీటి గుంటలు తవ్వించి ఏర్పాటు చేస్తారని,తద్వారా వర్షపు నీటిని నిల్వ వుంటుకొనే అవకాశం ఉందని తెలియజేశారు. భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులేనని తెలియజేశారు. కావున ఆసక్తిగల రైతులు వ్యవసాయ శాఖ ఏఈఓలను కానీ మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలని కోరారు. అనంతరం రైతులకు పామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ సౌమ్య రైతులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడికు శుభాకాంక్షలు తెలిపిన ఆపతి రామారావు



తల్లాడ, మార్చి 19 (ప్రజా జ్యోతి న్యూస్): భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరు కోటేశ్వరరావుని ఆ పార్టీ తల్లాడ మండల సీనియర్ నాయకులు ఆపతి రామారావు బుధవారం కలిశారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుదర్శన్ మిశ్రా, గాదె కృష్ణారావు, దార్ల శంకర్ గౌడ్ ,పెరిక కిరణ్ కుమార్, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు, నాగేశ్వర్ రావు ఉన్నారు.

## అన్నారుగూడెం విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ వితరణ




తల్లాడ, మార్చి 19 (ప్రజా జ్యోతి న్యూస్) : తల్లాడ మండలపరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రిని అందజేసింది. బుధవారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ పరీక్షా సామాగ్రి అందజేసారు. ఖమ్మం జిల్లా విద్యారంగంలొ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ చేయూత అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారదాదేవి, మురళీకృష్ణ, స్వరాజ్యలక్ష్మి, రత్నకుమారి, రామకృష్ణ స్వామి, లాల్సయ్యద్, ఇమ్మాన్యుల్ రాజు, రామారావు, గోపాలరావు, వింధ్యాధర, శ్రీదేవి, రాములు పాల్గొన్నారు.

## తల్లాడలో స్త్రీ టీ ప్రారంభం..




తల్లాడ, మార్చి 19 (ప్రజా జ్యోతి న్యూస్) : ప్రభుత్వం సహాయక సంఘాల్లో మహిళల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్త్రీ టీ తల్లాడలో ప్రారంభమైంది. తల్లాడ పట్టణంలోని మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లే దారిలో నూతనంగా స్త్రీ టీని ఏర్పాటు చేశారు. తల్లాడకు చెందిన దేవ సుధా అనే మహిళ గ్రూపు సభ్యురాలుకి మంజూరు చేయడంతో ఆమె టీతో పాటు కూల్ డ్రింక్స్, స్నాక్స్ పెట్టుకొని నడిపిస్తున్నారు. కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు స్త్రీ టీ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. రెండు రోజుల క్రితం మండలాధికారులు ఈ షాపును ప్రారంభించారు.

## దివ్యాంగులకు అండగా పుల్లారావు సేవలు హర్షనీయం

### డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి



కల్లూరు, మార్చి 19 (ప్రజా జ్యోతి) : చంద్రుపట్ల గ్రామంలో అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా బస్పాసులు అందించడానికి ఆర్థిక సహకారం అందించిన కల్లూరు ఏఎంసి డైరెక్టర్,బీసీ సంఘం నాయకులు లింగనబోయిన పుల్లారావు సేవలు అభినందనీయమని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజలక్ష్మి తెలిపారు.బుధవారం కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో అర్హులైన దివ్యాంగులకు ఉచిత బస్పాసుల పంపిణీ కార్యక్రమం జరిగినది.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ సొంత ఖర్చులతో తన గ్రామంలో ఉన్న దివ్యాంగులందరికీ ఉచితంగా బస్పాసులు పంపిణీ చేయాలని సంకల్పంతో సత్తుపల్లి డిపో వారితో సంప్రదించి తమ గ్రామంలోనే క్యాంపును ఏర్పాటు చేయాలని కోరగా క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.అర్హులైన దివ్యాంగులు 50 శాతం రాయితీతో కూడిన బస్పాసులతో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ,డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని ఆమె తెలిపారు.ఒక్కొక్క కార్డుకు అయ్యే ఖర్చును తానే భరిస్తూ ఉచితంగా పాస్ లు పంపిణీకి సహకరించిన ఏఎంసీ డైరెక్టర్,బీసీ సంఘం నాయకులు పుల్లారావును ప్రత్యేకంగా అభినందించారు. . సుదూర ప్రాంతమైన సత్తుపల్లి కి వచ్చి దివ్యాంగులు బస్సు పాసులు తీసుకోవడం వ్యయ ప్రయాసలతో కూడుకున్న విషయం కావడంతో తమ స్వగ్రామంలో క్యాంపు ఏర్పాటు చేసి ఉచితంగా దివ్యాంగులందరికీ బస్ పాస్ లు అందించాలని సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన పుల్లారావును పలువురు దివ్యాంగులు, గ్రామస్తులు అభినందించారు.61 మంది దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాస్ లు అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర.ఆనందరావు, సిబ్బంది కంచి.శాంసన్,గ్రామ పెద్దలు తూము నరసింహారావు, రామ నర్సింహారావు, చప్పిడి.నరసింహారావు,గోసు.కృష్ణారావు,రాయి నాగేశ్వరరావు, పరిగడుపు బాబురావు,కె యాలాద్రి,భారతి రాజా,పి వెంకటేశ్వర్లు(మేస్త్రి) మహేష్, జగదీష్,ఎల్ నాగేశ్వరరావు,పలువురు గ్రామస్తులు దివ్యాంగులు పాల్గొన్నారు.

# కల్లూరు బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ ప్రారంభం

### వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చడం హర్షణీయం

### ఆర్టీసీ సిబ్బందిని అభినందించిన సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి,ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు మార్చి19(ప్రజా జ్యోతి): గత మూడు సంవత్సరాలుగా కల్లూరు బస్టాండ్ లోని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఉచితంగా మూడు నెలల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమని,కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి,ఎంపీడీవో చంద్రశేఖర్ లు అభినందించారు.బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా కల్లూరు బస్టాండ్ లో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష మొదటిరోజు ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో కల్లూరు బస్టాండులో వేసవి లో మజ్జిగ పంపిణీ నిరంతరాయంగా సాగుతుందని అందుకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల ప్రజలు ఆర్టీసీని ఆదరించడం గొప్ప విషయమని అన్నారు.ఏ కార్యక్రమం చేపట్టిన మండల ప్రజలు సహకరించి విజయవంతం చేస్తున్నందుకు ఆర్టీసీ తరఫున



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రయాణికుల ఆరోగ్యం దృష్ట్యా సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక చొరవ తీసుకొని కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఇప్పటికీ మూడు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రజా శ్రేయస్సు దృష్ట్యా భవిష్యత్తులో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎల్ డి సి శామ్యూల్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా,విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ వైవిలు సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి లో ఘనంగా స్వరాజ్యం వర్ధంతి వేడుకలు

కూసుమంచి మార్చి 19 ప్రజా జ్యోతి కూసుమంచి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల షన్మత రావు మాట్లాతు మల్లు స్వరాజ్యం ఉన్నతమైన భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కమ్యూనిస్టుల ప్రభావంతో తన చిన్ననాటి నుండి 13, సంవత్సరాల వయసులోనే అజ్ఞాతంలో వెళ్లి తుపాకి సీత భూమి పేద ప్రజల కోసం పోరాటం సాగించింది అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన వీర వనిత అని, ఆనాటి నుండి తనత తుది శ్వాస విడిచే వరకు తన మాటే ఒక తూటాగా పేద ప్రజల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిందన్నారు. కార్మిక వర్గం రాజ్యం సాధించాలని పోరాడిన యోధురాలు ఒక సందర్భంలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై శాసనసభలో తన గళాన్ని విప్పి పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసింది అని అన్నారు. పార్టీలో నిర్మాణపదంగా జాతీయ నాయకురాలుగా ఎదిగి చివరకు టు పార్టీకి అంకితమై ప్రజల పర్చిన పోరాడిన యోధురాలు నేడు ప్రజలు ఎదుర్కొంటున్న




సమస్యలను పరిష్కార దిశగా పోరాటనమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు తోటకూరి రాజశేఖర్, శీలం గురుమూర్తి బిక్కసాని గంగాధర్, తాళ్లూరి వెంకటేశ్వరావు, ఆఫీస్ కార్యదర్శి ఆఫీస్ కార్యదర్శి పొట్ట పెంజర ప్రసాద్ పాల్గొని నివాళులర్పించారు.

# రొయ్యల సాగుపై మత్స్యకారులకు అవగాహన సదస్సు






కూసుమంచి, మార్చి 19 (ప్రజా జ్యోతి) : మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు కార్యక్రమంలో మత్స్యకారులు శివారెడ్డి ఆక్వా ఫార్మ్స్, నల్గొండ లో వనామి రొయ్యల సాగు గురించి మరియు వెన్న మీ రొయ్యల సాగులో అనుసరించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్షేత్రస్థాయిలో మత్స్య రైతును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర మత్స్యశాఖ హైదరాబాదు ను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాలైన సబ్సిడీ పథకాలను గురించి తెలుసుకున్నారు. చివరిగా జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ ను మత్స్యకారులు క్షేత్రస్థాయిలో సందర్శించి జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాలైన చేపల సబ్సిడీ స్కీములను గురించి రైతులు అక్కడ ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ద్వారా సంక్షిప్తంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి సుమారు 10 మత్స్యకారులు పాల్గొన్నారు.

## సునీతా విలియమ్స్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) : తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకొని భూమిమీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ కు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అంతరిక్ష పరిశోధన రంగంలో విశేష సేవలు అందించిన సునీతా విలియమ్స్ ధైర్య సాహసాలు, అంతరిక్ష ప్రయోగాల్లో వారు చూపించిన నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలో మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనమని నామ నాగేశ్వరరావు అన్నారు. సునీతా విలియమ్స్ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలుస్తారని సైన్స్ మరియు స్పేస్ టెక్నాలజీ అభివృద్ధికి ఇది స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. సునీతా విలియమ్స్ సాధించిన ఘనత ప్రపంచ వ్యాప్తంగా పరిశోధకులకు, వ్యోమగాములకు, యువతకు గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు.





# బడ్జెట్ అంకెల గారడీ

(మొదటి పేజీ తరువాయి)



మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది.మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారు.నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు.కేసీఆర్ సుపరిపాలనలో దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు,ఇప్పుడా ప్రస్తావనే లేదు.దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారు. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరు.బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే,మహిళామణులు నీళ్ల కోసం బిందెలు పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందరమ్మ రాజ్యంలో నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయిపదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు.చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదు.మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది అన్నారు.

# భూమి అక్రమించుకున్నారని చెప్పడాన్ని ఖండిస్తున్నాం.

## బాధితుడు బూర్లే వేలాద్రి నర్సింహారావు

కూసుమంచి, మార్చి19 (ప్రజా జ్యోతి) : కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో తన భూమిని అక్రమించుకోవడమే కాకుండా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఖాళీ స్థలం బాధితుడు బూర్లే వేలాధ్రి నర్సింహారావు ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నాయకన్ గూడెం గ్రామంలో సర్వే నెంబర్ 253 లో 1500 చదరపు గజాల భూమిని నా భార్య బూర్లే కరుణ పేరుతో 2006 సంవత్సరంలో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఆ భూమిని ఇద్దరు వ్యక్తులు 2020సంవత్సరంలో దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం కోసం ప్రయత్నించారని, ఈ విషయాన్ని ఎస్ఐ, ఎస్పీ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా మా గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు అక్రమించుకున్నారని తెలిపారు. అలాంటి వారు మాపై తప్పుడు ప్రచారం చేస్తూ, మీడియా సమావేశం పెట్టిన వార్త రాయిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

# విజయవంతంగా ముగిసిన క్రీడా పరికరాల పరిశీలన





కల్లూరు మార్చి19(ప్రజా జ్యోతి): మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పరికరముల పరిశీలన కార్యక్రమం బుధవారంతో ముగిసింది.కల్లూరు మండలంలో ఉన్న 57 పాఠశాలలను విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత వ్యాయామ విద్య నిపుణులు బోడా భీమా పసుపులేటి వీర రాఘవయ్య ప్రతి పాఠశాలను సందర్శించి క్రీడా పరికరమును పరిశీలించి వాటి యొక్క నాణ్యత పైన సూచనలు సలహాలు అందించి చిన్నపిల్లలకు కావలసినటువంటి ఆట వస్తువులు ఎలా ఉండాలి మధ్య తరగతి వారికి ఏ విధముగా ఉండాలి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏ విధముగా ఉండాలని అన్న విషయాలను తెలియజేసి కల్లూరు మండలం నందు ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లోనూ అత్యంత క్రీడా ప్రామాణిక మైనటువంటి క్రీడా వస్తువును కొనుగోలు చేసి ప్రదర్శన ఏర్పాటు చేసి వారి యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందించి మూడు రోజులు నిర్వహించి నటువంటి క్రీడా పరికరముల పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్క ప్రధానోపాధ్యాయులకు సహోపాధ్యాయులకు అలాగే పూర్తి సహాయ సహకారాలు అందించినటువంటి ఎంఆర్సి స్టాఫ్ అందరికీ వ్యాయామ విద్యా విభాగం కల్లూరు మండలం కల్లూరు మండలం విద్యాశాఖ నుంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.

# ఆత్మీయత.. మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

(మొదటి పేజీ తరువాయి)

సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో మసీదుకు రూ. లక్ష చొప్పున మంజూరు : మంత్రి పొంగులేటి మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్తాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.





# ఎస్.బీఐ మేనేజర్. సురేందర్ కు రాష్ట్ర స్థాయిలో అవార్డు



కూసుమంచి, మార్చి 19 (ప్రజా జ్యోతి) : కూసుమంచి ఎస్ బీఐలో ఉత్తమ సర్వీసు లు అందించిన మేనేజర్ వడిత్య . సురేందర్ రా ష్ట్రస్థాయి దక్కింది. అవార్డు హైద్రాబా ద్ లో ఎస్బీఐ సీజీఎం మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. మండలంలోని లోక్యాతం డాకు చెందిన సురేందర్ రెండున్నర సంత్సరాల కిందట కూసుమం చిలో ఎస్బీఐ మేనేజర్ గా బదిలీపై వచ్చారు. ఉత్తమ బ్యాకింగ్తో పాటు, ఎక్స్లెంట్ పెర్ఫామెన్స్ కింద మేనేజర్గా గుర్తింపు రావటం పట్ల సిబ్బంది, వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హస్నాబాద్ లో వేసవి కాలం నీటి ఎద్దడిని పరిష్కరించాలి

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి డిమాండ్



తిరుమలాయపాలెం, మార్చి 19, ప్రజా జ్యోతి : తిరుమలయపాలెం మండలం, హస్నాబాద్ గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు కానీ వేసవి కాల నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని హస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కి బుధవారం వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మండల నాయకులు మాగి లక్ష్మయ్య ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండలు విపరీతంగా 48, 52, డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉన్నది కావున గ్రామాలలో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉన్నది కాబట్టి గ్రామంలో గతంలో గ్రామ నీటి అవసరాల కోసం ముత్యాలమ్మ చెరువు కట్ట దగ్గర వేసిన బోర్ కి మోటార్ ఫిటింగ్ చేసి గ్రామానికి నీటి సరఫరా చెయ్యాలి దీని ద్వారా గ్రామానికి మంచినీటి సమస్య తగ్గే అవకాశం ఉన్నది కాబట్టి తక్షణమే మోటర్ ఫిటింగ్ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగి రాకేష్ మాగి విజయ్. రాచకొండ సాయిబాబు పాల్గొన్నారు.

## ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం





ఖమ్మం ప్రతినిధి, ( ప్రజా జ్యోతి ) : ఖమ్మంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరుపేదల పెన్నిధిగా అక్కున చేర్చుకునే ఆపన్న హస్తం ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం . చారిటబుల్ ట్రస్ట్ సంస్థ చైర్మన్ చెరుకూరి రాజీ తండ్రి గుండవరపు శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కాలవద్దు శివాలయం నందు నిరుపేదలకు అన్నప్రసాద వితరణ దాదాపు 300 మంది నిరుపేదలకు స్వయంగా వడ్డించి కడుపు నింపారు.

ఈ సందర్భంగా చెరుకూరి రాజీ మాట్లాడుతూ పేదలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పేదలకు అవసరమైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ట్రస్టు పని చేస్తుందని బుధవారం వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో అతిధులుగా కొందరు ప్రముఖులు వచ్చి దీవెనలు ఇచ్చి అభినందించారు.





## ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) : ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే ర్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు. మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్దత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు. దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతా రామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

